క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

చారకొండ: మండల కేంద్రంలో సోమవారం ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్ అధ్యక్షతన రైతు వేదిక కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయసుధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, ఎంపీ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

22న ఉచిత కంటి వైద్యశిబిరం

నాగర్‌కర్నూల్ క్రైం: ఈనెల 22న జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బీరం శివారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కంటి వైద్యశిబిరంలో కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొర ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. వివరాలకు 9440454284 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



కొల్లాపూర్: సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని గిరిజన సంఘం నాయకులు ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సూచించారు. ఈనెల 22న నిర్వహించే మహాభోగ్‌బండార్ వేడుకలకు రావాలని ఎమ్మెల్యేను గిరిజన సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను సత్కరించారు. గిరిజనుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కిషన్‌నాయక్, వైస్ చైర్మన్ సోమనాథ్‌నాయక్, ఎంపీపీ భోజ్యానాయక్, ఎంపీటీసీలు శంకర్‌నాయక్, పాండునాయక్ నాయకులు అశోక్, దశరథం, సీతారాం, శ్రీరామ్, తిరుపతినాయక్ తదితరులున్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ రామకృష్ణారెడ్డి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలలో ఎంతో మంది సైబర్ నేరాలకు యువతను మోసం చేస్తున్నారన్నారు. ఏదైన తెలియని నంబర్ నుంచి మెసేజ్‌లు వస్తే వాటికి సమాధానం ఇవ్వవద్దని, ఏమైనా ఇబ్బందులు వస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. అంతేకాకుండ తల్లిదండ్రులు చిన్నపిల్లలకు సెల్‌ఫోన్, బైక్‌లు ఇవ్వకూడదని ఎస్ఐ సూచించారు.

భక్తులకు అన్నదానం



కల్వకుర్తి: పట్టణంలోని గుమ్మబాలి శివాలయం సమీపంలో ఆదివారం భక్తులకు అన్నదానం చేశారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేదిరెడ్డి, రావెల శ్రీను, ఆనంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



తాడూరు: మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ ఝాన్సీ మామ లింగమయ్య(83) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్‌రెడ్డితో పాటు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు రేణుక, ఎంపీపీ, బీజేపీ నాయకులు నాగేష్, రాము తదితరులు పరామర్శించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

కొల్లాపూర్: పట్టణంలోని 11వ వార్డులో గుండెపోటుతో మరణించిన భాదర్‌పాషా కుటుంబాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. అదే విధంగా పట్టణంలోని ఐదో వార్డులో అనారోగ్యంతో మరణించిన భాజామియా కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నరేందర్‌రెడ్డి, భాదర్‌పాషా, సాంబశివుడు, సాయిరాం యాదవ్, దశరథం, ఎల్లగౌడ్ తదితరులున్నారు.

శివాజీ ఆశయాలు కొనసాగిస్తాం



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు

కొల్లాపూర్: హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేసిన ఛత్రపతి శివాజీ ఆశయాలు కొనసాగిస్తామని భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు అన్నారు. ఆదివారం కొల్లాపూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పట్టణంలో ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, శేఖర్‌గౌడ్, నందు రమేష్, షరేందర్, రమేష్ రాథోడ్, శివకృష్ణయాదవ్, పులిభరత్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రకల్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాస్కర్, శివ, బాలు, సునీల్, శివకృష్ణ, తేజ, క్రాంతి రమేష్, భీమేశ్, మెరుగు రాజు, శివ పాల్గొన్నారు.

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలంలోని ఆయా గ్రామాల్లోని యువకులు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి యువకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు శివ, శేఖర్, ప్రశాంత్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల పరిధిలోని ఆలేరులో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా చేశారు. మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జంకల ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ కోట్ల శ్రీనివాసులు, అవుల వెంకటస్వామి, సీపీఎం నాయకులు దేశమోని బిచ్చయ్య, మల్లయ్య, శర్మ, రఘు, కొండయ్య, సుల్తాన్ పాల్గొన్నారు.

మన్ననూర్: శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిలోని ఓం చౌరస్తాలో శివాజీ యువజన సంఘం, వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు వేరువేరుగా శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పులుజాల శేఖర్, వెంకటేష్, ఎంపీటీసీ రహీం, జయమ్మ, రఘుర్, వెంకటరమణ, హన్మంతరెడ్డి, సత్యనారాయణ, శివాజీ, చంద్రమౌళి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆదివారం పాతబస్టాండ్‌లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా భజరంగ్‌దళ్ యువకులు పల్లె శివ, రాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పల్లె శివ, జటప్రోల్ సర్పంచ్ ఎస్‌కె ఖాజా, సురేందర్‌గౌడ్, తలారి హన్మంతు, ఖలీల్, మూలె వెంకటేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో ఆదివారం శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోచమ్మ చౌరస్తా వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు తోట్ల మహేష్‌యాదవ్, మల్లేష్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, రాష్ట్ర కార్యదర్శి కల్మిచర్ల రమేశ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహాగౌడ్, శివ, శ్రీనివాస్, చిగుళ్లపల్లి శ్రీధర్, కృష్ణయ్య, జగదీశ్వర్, నర్సిరెడ్డి, అశోక్, రమేశ్, పాపయ్య, సురేశ్ పాల్గొన్నారు. అలాగే వెంకటాపూర్‌లో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

అచ్చంపేట రూరల్: హిందూ ధర్మం కోసం ఎనలేని పోరాటాలు చేసిన ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు కోరారు. ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు.



పెంట్లవెల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న భజరంగదళ్ యువకులు



ఆలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న యూత్ సభ్యులు



తిమ్మాజీపేటలో శివాజీ జయంతి ఉత్సవాలు



ఉప్పునుంతలలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం నాయకులు



చంద్రకల్‌లో శివాజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు



కొల్లాపూర్‌లో శివాజీ జయంతి వేడుకల్లో నాయకులు

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చారకొండ: నిరు పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం వరమని మర్రిపల్లి సర్పంచ్ నరేష్ నాయక్ అన్నారు. మండలంలోని మర్రిపల్లి పంచాయతీ పరిధిలోని జోగబండ తండాకు చెందిన సబావత్ వనిత గతంలో అనారోగ్యం నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతో మంజూరైన రూ.15 వేల చెక్కును సర్పంచ్ ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి



కల్వకుర్తిరూరల్: మండలంలో పార్టీ బలోపేతానికి కృషి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, మల్లేశ్, రాము, మహేశ్వరి, రేణుక, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వెల్దండ: మండల పరిధిలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన వారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం రుద్రా ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో పోతేపల్లికి చెందిన యాదయ్య, లింగారెడ్డిపల్లికి చెందిన రామస్వామి కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఏకుపల వెంకటేష్‌యాదవ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నరేష్‌యాదవ్, డైరెక్టర్స్ రాజేష్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, పాండు, మల్లేష్‌యాదవ్ ఉన్నారు.

మేడిపూర్‌లో కబడ్డీ పోటీలు ప్రారంభం



కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

తాడూరు: మండలంలోని మేడిపూర్‌లో సహస్ర రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఓపెన్ టూ ఆల్ కబడ్డీ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నీలో 40 టీంలు పాల్గొన్నాయి. తెలంగాణ డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ రోహిణి, సర్పంచ్ ప్రమీలమ్మ, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశ్, గ్రామస్తులు జంగిరెడ్డి, ముత్యాలాచారి, యువకులు పాల్గొన్నారు. సోమవారం పోటీలు ముగుస్తాయని, విజేతలకు బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. దాతలు శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, బెల్లె రామకృష్ణ, రామస్వామి, నిర్వాహకులు కుర్మయ్య, నరేందర్‌రెడ్డి వేణు, సుల్తాన్, సైదులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి



ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

కోడేరు: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కలిసి కట్టుగా పని చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మిద్దె శాంతయ్య, వీరపాగ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పస్పులలో యాత్ జోడో బూత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వృత్త రాముడు, గ్రామ అధ్యక్షులు సత్తయ్య, ఉస్సేన్, రాములు, వెంకటేష్, నర్సింహ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: తుదిశ్వాస వరకు దివంగత మార్యాల సర్పంచ్ మల్లయ్య కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో మల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుభాకర్‌రెడ్డి, నిజాముద్దీన్, శేఖర్ తదితరులు ఉన్నారు.

ముగిసిన ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు జంగం శివయ్య

కోడేరు: మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం ప్రారంభమైన ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉదయం స్వామివారికి కళ్యాణోత్సవం, పూర్ణాహుతి, బలిహరణ, మహానివేదన, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు జంగం శివయ్య తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదేవిధంగా నాగరాజుశెట్టి, గీత భక్తులకు ఉచితంగా లడ్డు పంపిణీ చేశారు.

తారకరత్నకు నివాళి

కోడేరు: నందమూరి తారకరత్న ఆకాల మరణం చెందడంతో టీడీపీ మండల అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరత్న మృతి బాధాకరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కళాకారుడికి పరామర్శ



తాడూరు: మండలంలోని బలాన్‌పల్లికి చెందిన కళాకారుడు నాగయ్య అనారోగ్యంతో మంచం పట్టాడు. ఈ మేరకు ఆదివారం తోటి కళాకారులు దమ్ము రవి, జంగయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, తదితరులు ఆయనను పరామర్శించారు.

తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం



కందనూలు: జిల్లా కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం నిర్వహించిన తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థులకు పూసే ఫైట్స్‌తో పాటు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలర్ బెల్టు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ శెట్టి, జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ మాస్టర్ రవికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సామ నాగరాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

మన్ననూర్: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి లింగమయ్య స్వామి ఆలయం ప్రాంగణంలో చెంచులకు ఆట, పాటలు, జాగరణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు లింగమయ్య స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివ పార్వతులకు ఆలయ కమిటీ దంపతులు(చెంచులు) వేదపండితులు నర్సింహ శాస్త్రీ సమక్షంలో అత్యంత వైభవోపేతంగా కల్యాణం జరిపించారు. కల్యాణానికి సాంప్రదాయంగా జాలారు సత్యనారాయణ స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో వనవాసి కల్యాణ పరిషత్ బాధ్యులు లింగయ్య, అశోక్‌రెడ్డి, కర్ణం నారాయణ, లక్ష్మయ్య, వెంకటయ్య, శ్రీనివాసులు, శేఖర్, సత్యం, ఆదిత్య, నర్సింహ, పరమేష్, ఆంజయ్యలు, సంబు కోశ, జయమ్మ, ప్రభావతమ్మ పాల్గొన్నారు.



గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

కొల్లాపూర్: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని బండూగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం అనాథ బాలికలు34 మందికి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

తాడూరు: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలను నట్టేటా ముంచిందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండ నాగేష్ విమర్శించారు. ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మేడిపూర్‌లో నిర్వహించిన సమావేశం నిర్వహించారు.

లింగాల: రాష్ట్రంలో బీజేపీ పాలన వస్తేనే బతుకులు బాగుపడతాయని బీజేపీ నియోజకవర్గం నాయకుడు సతీష్‌మాదిగ అన్నారు. బీజేపీ చేపట్టిన 'ప్రజాగోస–బీజేపీ భరోసా' కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి మండలంలోని లింగాల, అప్పాయిపల్లిలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముత్యాలు, బాలాజీ, శంకర్, నరేశ్వరం, నవీన్, విష్ణు, మహేష్ పాల్గొన్నారు.



అనాథ బాలికలకు ఆర్థికసాయం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు

వనం ఝాన్సీరాణికి నివాళి

అచ్చంపేట రూరల్: బీజేపీ జాతీయ నాయకురాలు దివంగత వనం ఝాన్సీరాణి ఆలు పెంచిన పోరాట యోధురాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ అన్నారు. దివంగత వనం ఝాన్సీరాణి వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ఝాన్సీరాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం



గుండాలలో శివపార్వతులకు కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



తాళ్లపల్లిలో శివపార్వతుల కల్యాణోత్సవంలో సర్పంచ్, సింగిల్‌విండో చైర్మన్, భక్తులు

తెలకపల్లి: శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని తాళ్లపల్లి శివాలయంలో శనివారం అర్ధరాత్రి తర్వాత శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శివరాత్రిని పురస్కరించుకుని కల్యాణోత్సవంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు పూజారులు శివపార్వతుల విశిష్టత, అవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌గౌడ్ దంపతులతో పాటు సింగిల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం అర్ధరాత్రి శివపార్వతులకు అర్చకులు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి ఉత్సవ మూర్తులను మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గుండాల దేవాలయానికి తీసుకొచ్చిన శివపార్వతులకు కల్యాణోత్సవాన్ని వేద మంత్రోచ్చారణతో, దమ్మపాయిద్యాలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు విజితారెడ్డి, ఈఓ ప్రసాద్, ఆలయ అర్చకులు బాలస్వామిశర్మ, కృష్ణయ్యశర్మ, సురేష్‌శర్మ, నరహరిశర్మ, వీరేశంశర్మ, సంతోష్‌శర్మ, శివ తదితరులు ఉన్నారు.

సంతాపం

అచ్చంపేట రూరల్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, భరత్‌ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన సికింద్రాబాద్ ప్రాంతానికి తన అమూల్యమైన సేవలం దించారన్నారు. సాయన్న మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.